# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 8.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 273 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మహా శివరాత్రి

శుక్రవారం, సూర్యోదయం: 6-29, సూర్యాస్తమయం: 6-24. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 9-58 వరకు. నక్షత్రం: శ్రవణం ఉదయం 10-48 వరకు, తదుపరి ధనిష్ఠ. వర్జ్యం: పగలు 2-13 నుంచి పగలు 3-39 వరకు. రాహుకాలం: ఉదయం 10-57 నుంచి పగలు 12-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-52 నుంచి ఉదయం 9-40 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-50 నుంచి పగలు 1-38 వరకు. అమృతకాలం: రాత్రి 10-42 నుంచి రాత్రి 12-07 వరకు.



## తులం 65,650

బంగారం ఆల్‌టైం హై

ఈ ఏడాది 72వేలకు చేరుతుందని అంచనాలు

› 12

# పదేండ్లల్ల ఎన్నడూ ఇట్ల సూడలే

## కండ్లముందే పొలం పర్రెలుబారింది.. సర్కారుకు పట్టింపేలేదు



నెర్రెలు బారిన తన పొలాన్ని బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, వినోద్, గంగుల కమలాకర్, రసమయి, కౌశిక్‌రెడ్డికి చూపుతున్న కరీంనగర్ జిల్లా ఇరుకుల్ల రైతు ఎర్ర శ్రీనివాస్

- రెండెకరాలు ఎండింది.. ఇంకో రెండు పొయ్యేటట్టున్నది
- అర్ధరాత్రి కరెంటు ఇస్తామంటున్నరు.. ఎట్ల జేస్తం?
- మళ్లీ బావులకాడ పండుకునే పరిస్థితులు వచ్చినయ్
- నీళ్లివ్వకుండా సంపుతున్నరు.. సావే కనబడ్తున్నది
- కేటీఆర్ ముందు వాపోయిన రైతు ఎర్ర శ్రీనివాస్
- ఇరుకుల్ల రైతులకు ధైర్యం చెప్పి ఓదార్చిన కేటీఆర్
- బీఆర్‌ఎస్ నేతలతో కలిసి పంట పొలాల పరిశీలన

**• బతికుండి కొట్లాడుదాం**

"సమస్యకు చావు పరిష్కారం కాదు. ఎవరూ అటువంటి ఆలోచన చేయవద్దు. బతికుండి కొట్లాడదాం. నీళ్లివ్వని ప్రభుత్వాన్ని నిలదీద్దాం. చావు అనే ఆలోచనను మనసులోకి రానివ్వొద్దు. మేమంతా అండగా ఉంటాం. న్యాయం జరిగేవరకు పోరాడుతాం.

-ఇరుకుల్ల రైతులతో కేటీఆర్

కరీంనగర్, మార్చి7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ''గత పదేండ్లలో ఇంతటి దరిద్రాన్ని చూడలేదు.. కాలం అయినా కాకపోయినా మీరు నీళ్లు ఇచ్చిన్రు. రెండు పంటలకు కాలువల ద్వారా నీళ్లు అచ్చినయి. గట్లనే వత్తయిని వరి ఏసుకున్నం. ఇప్పుడు మా కండ్ల ముందే పొలం పర్రెలు పారుతాంది. అడ్డగోలు ఖర్సులు పెట్టుకున్నం. మాకు చావు తప్ప మరో గతే కనపడుత లేదు'' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు రైతులు తమ అవేదన వ్యక్తం చేశారు. గురువారం కరీంనగర్‌లో జరిగిన ముఖ్యనాయకుల సమావేశం అనంతరం కరీంనగర్ మండలం ఇరుకుల్ల › 5వ పేజీలో

## వరి పొట్టకొచ్చింది.. మా పొట్టకొట్టొద్దు

సాగునీరు ఇవ్వాలని రైతుల ఆందోళనలు

- అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులు
- ప్రాజెక్టుల కిందా ఎండుతున్న పంటపొలాలు
- నీళ్లడిగితే కేసులు పెడతామని బెదిరింపులు
- పంటలను కాపాడుకునేందుకు భగీరథయత్నాలు
- చివరి ఆయకట్టు వరకూ నీళ్లివ్వాలంటున్న రైతులు

› 5

## రాత్రి కరెంటుకు రైతు బలి

అర్ధరాత్రి పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లగా పాముకాటు

జనగామ జిల్లాలో కరెంటు షాక్‌తో యువరైతు మృతి

› 3



తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ నేతలు గాదరి కిశోర్, నాగేందర్‌గౌడ్

## బాబు పెంపుడు బిడ్డవు

- రేవంత్ రెడ్డీ.. నువ్వు పాలమూరు బిడ్డవి కాదు
- విధ్వంసాన్ని ప్రోత్సహించేలా ఉన్మాద భాష
- ఆ వ్యాఖ్యల్ని కోర్టు సుమోటోగా తీసుకోవాలి
- రేవంత్ భాష .. మానసిక స్థితికి నిదర్శనం
- సీఎంపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ) : సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ కాదని, చంద్రబాబు పెంపుడు బిడ్డ అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. పాలమూరు సభలో రేవంత్ వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి చర్యలు తీసుకోవాలని హైకోర్టు, సుప్రీం › 3వ పేజీలో

## మగాడివైతే ఇచ్చిన మాట నిలబెట్టుకో

- వందరోజుల్లో హామీలు నెరవేర్చు
- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్
- ఎన్నికల తర్వాత బీజేపీలోకి జంప్ అయ్యే మొదటి వ్యక్తి రేవంతే
- జేబులో కత్తెర పెట్టుకొనేది దొంగలే
- రేవంత్ పక్కనే మానవ బాంబులు
- ఆయన ఐదేండ్లు ఉండాలె: కేటీఆర్

› 5



## కేసీఆర్‌వి కిట్లు.. రేవంత్‌వి తిట్లు

- సీఎం తన పౌరుషాన్ని పాలనలో చూపెట్టాలి
- రేవంత్ కుసంస్కారి.. కేసీఆర్‌ను తిడితే సహించం
- తిట్టాలనుకుంటే నీ గురువు చంద్రబాబును తిట్టు
- పేగులు మెడలో వేసుకొనేది మనుషులా? రాక్షసులా?
- జీతాలు వేశామంటున్నరు.. మరి రైతుబంధు ఏది?
- సంగారెడ్డి, నారాయణఖేడ్‌లో సీఎంపై హరీశ్ నిప్పులు

› 2



## గవర్నర్ తిరస్కరణ చెల్లదు

### క్యాబినెట్ సిఫారసులకు కట్టుబడి ఉండాల్సిందే

- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కేసులో హైకోర్టు తీర్పు
- సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలే తప్ప ప్రతిపాదనలను తిరస్కరించరాదు
- కోర్టులకు గవర్నర్ జవాబుదారీ కాదు.. కానీ వారి నిర్ణయాలపై న్యాయసమీక్ష చేయొచ్చు
- కోదండరాం, అలీఖాన్ నామినేషన్లు చెల్లవు
- సీజే నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యలు
- రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ కొట్టివేత

హైదరాబాద్, మార్చి7 (నమస్తే తెలంగాణ): గవర్నర్‌లో కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో అభ్యర్థుల పేర్లను ప్రతిపాదిస్తూ కేసీఆర్ మంత్రివర్గం చేసిన సిఫారసులను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ › 8వ పేజీలో

## పాలమూరు ఎమ్మెల్సీ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రకటించిన పార్టీ అధినేత కేసీఆర్

› 2



## ఒంటిపూట బడి 15 నుంచి

- ఉదయం 8 నుంచి 12.30 వరకు తరగతులు
- పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడి

› 8

## 'రాష్ట్ర సీడ్స్' ఎండీపై వేటు

- కేశవులుపై విచారణకు మంత్రి తుమ్మల ఆదేశం
- ఐఏఎస్ అధికారి హరితకు అదనపు బాధ్యతలు
- ఇతర కార్పొరేషన్లపైనా విచారణకు నిర్ణయం

› 6

## నీళ్లు లేక స్కూళ్లు మూత!

- బెంగళూరులో నీటి కటకట
- ప్రైవేటు ట్యాంకర్ల రేట్లు డబుల్
- కాంగ్రెస్ పాలనలో కర్ణాటక ప్రజల అష్టకష్టాలు
- ఆందోళనలకు విపక్షం పిలుపు

› 7



గురువారం ఎలివేటెడ్ కారిడార్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి తదితరులు

## ఎలివేటెడ్ 'కారిడార్'లో మెట్రో గల్లంతు!

- డబుల్‌డెక్కర్ ఫ్లైఓవర్‌పై స్పష్టతనివ్వని సీఎం
- కేసీఆర్ సర్కార్ ప్రతిపాదనలు బుట్టదాఖలు
- భవిష్యత్తులో విస్తరణకు అవకాశమే లేదు
- మెట్రో సాధన సమితి సభ్యుల ఆందోళన

**ముఖ్యమంత్రి రేవంత్ సభలో ప్లకార్డులతో నిరసన**

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 7 (నమస్తే తెలంగాణ): ప్యాట్నీ-తూంకుంట మధ్య కారిడార్‌లో మెట్రో ప్రస్తావన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ప్రాజెక్టు స్వరూపం ఎలా ఉంటుందో తెలియకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కారిడార్‌కు శంకుస్థాపన చేశారా? అంటూ మండిపడుతున్నారు. ప్రచారానికి అధిక ప్రాధాన్యమిస్తూ.. ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మేడ్చల్ మెట్రో › 8వ పేజీలో

## కేంద్ర ఉద్యోగులకు 4% డీఏ

- కరువుభత్యం పెంచుతూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం
- మరో ఏడాదిపాటు 'ఉజ్వల' గ్యాస్ రాయితీ
- 10వేల కోట్లతో ఏఐ మిషన్
- ముడి జనపనారకు మద్దతు ధర పెంపు
- ఎన్నికల వేళ నిర్ణయాలు

› 7



## సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్-2!

- బొగ్గు ఉత్పత్తికి అనుమతిపై కేంద్రం సానుకూలత
- డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

› 12



## ఎమ్మెల్యే కాలేజీ కూల్చివేత

### మర్రి రాజశేఖర్‌రెడ్డిపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు

- అడ్డుకున్న విద్యార్థులు.. స్వల్ప ఉద్రిక్తత
- కదిలివచ్చిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు
- అందుబాటులోకి రాని మేడ్చల్ కలెక్టర్
- జడ్జి ఆదేశాలతో కూల్చివేతలు నిలిపివేత
- మేం భూములు ఆక్రమించలేదు: మర్రి

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ)/దుండిగల్: మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై ప్రభుత్వం కూల్చివేతల అస్త్రం ప్రయోగించింది. ఆయనకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్ కళాశాల (ఐఏఆర్‌ఈ) భవనాలను మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదామర చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కళాశాల › 8వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 63 | 107 | 187 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 129 | 213 |

Conditions Apply. Issued in the interest of consumers



